
# పాలముంతలో విషబిందువులు



## రావినూతల సువర్ణాకన్నన్

"రాజా!..."

పుస్తకాల బొత్తి ఎడం భుజం మీద పెట్టుకుని ఆ చేత్తోనే వాటిని గట్టిగా పట్టుకుని పరధ్యానంగా నేల చూపులు చూస్తూ నడుస్తూన్న రాజు త్రుళ్ళి పడ్డాడు.

"ఏమి టాజా!... నువ్వు కూడా లేటా? నేను లేట్! ... రా!... కూర్చో పోదాం" ఆహ్వానించింది రాధిక.

రాజు ముఖం వెలిగిపోయింది.

"అవునమ్మాయిగారూ! ఈరోజు అమ్మకి కూరలు తెచ్చేసరికి ఆలస్యం అయిపోయింది. అందుకే అన్నం కూడా తినకుండా వెళ్ళిపోతున్నాను!" గబగబ ఆగివున్న కారు దగ్గరికొస్తూ అన్నాడు ఇంటర్ చదువుతున్న పదహారేళ్ల రాజు

"అయితే రా!... స్కూల్ దగ్గర దిగి పోదువుగాని" అని, "రాఘవయ్యా తలుపు తియ్యి!" ఆజ్ఞ జారీ చేసింది పదమూడేళ్ళ రాధిక!

"వద్దమ్మాయిగారూ!... వాడింకా భోజనం చెయ్యలేదు!... అన్నం తినకుండా వెళ్ళిపోతే వాళమ్మ ఊరుకోదు. మీరెళ్ళండి" మెల్లగా అన్నాడు రాఘవయ్య

కారు ఎక్కాలనే ఉబలాటం తండ్రి చూసిన కోర చూపుతో దిగిపోయింది రాజుకి.

"అవునమ్మాయిగారూ! నేను అన్నం తినాలి!" అనేశాడు. అంతే... కారు దూసుకుపోయింది.

అంతవరకు ఆగివున్న రాజు ఉస్సురంటూ తిరిగి నడకప్రారంభించాడు అతని మనసంతా చిరాగ్గా అయిపోయింది. "ఛీ! ఈ నాన్న ఎప్పుడూ ఇంతే... నేను కారెక్కితే తనకేం నష్టం?" గొణుక్కున్నాడు.

రాధిక ఇంజనియర్ గోవర్ధన్‌గారి ఏకైక పుత్రిక. ఓ మంచి కాన్వెంట్‌లో ఎయిత్ చదువుతోంది.

రాజమహల్లాంటి వారింటికి దొడ్డివైపు ఓ మూలగా ఔట్‌హౌస్ వేయించి డ్రైవర్ రాఘవయ్యకి ఇచ్చాడు గోవర్ధన్. అతని భార్య ఓ సోషల్ లేడీ!

రాఘవయ్య, లక్ష్మి దంపతులకు రాజు కాక మరో ఇద్దరాడపిల్లలున్నారు.

గోవర్ధన్ మంచి డ్రింకర్. అప్పుడప్పుడు భార్యని కూడా తాగమనడం, ఆవిడ తాగడం కూడా జరుగుతూ ఉంటాయి.

రాఘవయ్యకి వయస్సు పైబడుతున్నా

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ వైద్యం

దురభ్యాసములకు లోనై, దాంపత్యసౌఖ్యం పొందలేనివార్కి హెర్నియా, చర్మవ్యాధులకు పోష్టు ద్వారా వరి బీజం(బుడ్డ) ఇస్నోఫిలియా, ఉబ్బసం (దమ్ము) జీర్ణాశయ(గ్యాస్ట్రిక్)మూత్ర,స్త్రీల వ్యాధులకు ఆపరేషన్ లేకుండా చికిత్స చేయబడును. -రండి

డా॥ దేవర

3/1 బ్రాడీపేట, గుంటూరు. (A.P.)



మీ గృహాలంకరణకు కావలసిన ఫర్నిషింగ్స్, డోర్ కర్టెన్స్ బెడ్ షీట్స్, టవల్స్, కార్ సీట్ కవర్స్, సోఫా కవర్స్‌కు

దర్శించండి

ఫోన్: 73708

డెకార్స్

V.H.R. కాంప్లెక్స్, బీసెంట్ రోడ్ విజయవాడ-2.

PAPUB





"కర్కశంగా, గరుకుగాఉండే పళ్ళపొడులు మీ పళ్ళకు, చిగుళ్ళను హానికలిగించవచ్చు..."

కోల్గేట్ టూత్ పౌడర్‌తో మీ చిగుళ్ళను, చెడుశ్వాసను కూడా అరికట్టండి పళ్ళను కాపాడుకోండి.






కోల్గేట్ టూత్ పౌడర్ ఎంతో మెత్తగా ఉండే తెల్లని పౌడర్. అది అతి మృదువుగా మీ చిగుళ్ళను తోముతుంది. అంతేగాకుండా దానిలో ఉండే సున్నితమైన మెరుగునిచ్చే పదార్థం మీ పళ్ళ మీది పాచిపొరలను తొలగిస్తుంది. మీ పళ్ళను శుభ్రపరచి తెల్లగా చేస్తుంది. కోల్గేట్‌లోని పుష్కలమైన నురుగునిచ్చే చర్య పళ్ళ సందులలోనికి చొచ్చుకుపోయి చెడు వాసనను దంతక్షయకారకములైన సూక్ష్మ క్రిములను తొలగిస్తుంది.

మీ కుటుంబానికి కోల్గేట్ టూత్ పౌడర్‌తో అధునాతనమైన తీరులో దంతరక్షణ సమకూర్చండి. దానియొక్క చల్లని, పిప్పరమెంట్ రుచిని వారంతా మెచ్చుకుంటారు.

TP.G.30Tl


## పాలకుండలో...

అమ్మాయిల రంధి మాత్రం వదల్లేదు. చిన్నతనం మంచీ... అందుబాటులో ఉన్న ఆడపిల్లల్ని తెలివిగా ఉచ్చువేసి పట్టేసేవాడు.

అడపాదడపా తన్నులు తినడం, అంటురోగాలతో హాస్పిటలు పాలవడంకూడా కద్దు.

బిజీ జీవి అయిన గోవర్ధన్ ఇలాంటివి అంతగా పట్టించుకునేవాడు కాదు. తనదగ్గర మంచిగా ఉన్నాడు అది చాలు! అనుకునేవాడు.

రాజా చురుకైన పిల్లాడు. కానీ సినిమాల పిచ్చి ఎక్కువ. రాధిక కూడా వచ్చిన ప్రతి సినిమా చూస్తుంది. రాజంటే ఆ పిల్లకి ఒక విధమైన అభిమానం.

కానీ గోవర్ధన్‌కి తన కూతురు ఒక కారు డ్రైవర్ కొడుకుతో, అదీ తన ఉప్పు తిని బ్రతికే రాజాతో చనువుగా మాట్లాడడం సహించలేదు.

అది తెలిసిన రాఘవయ్య కూడా తన భార్యా బిడ్డల్ని దూరంగానే ఉంచుతాడు.

అందుకే ఈరోజు రాధిక రాజాకి లిఫ్టు ఇస్తానన్నా అతను అంగీకరించలేదు. ఇది అలవాటుగా మారచ్చు! ఆపై యజమాని తనకి ఉద్వాసన చెప్పవచ్చు!

రాజాకి ఆ రోజు మనసు మనసులో లేదు. "అసలు నాన్నకిబుద్ధి లేదు! తనైతే ఎప్పుడూ కార్లోనే తిరుగుతాడు. మరి మే మెక్క కూడదు!... జీవితంలో కారు ఎలాగూ కొనలేం! కనీసం ఎవరైనా లిఫ్టు ఇస్తానంటే మధ్య ఈయన సొమ్మేం పోయిందట?..." ఇలా వున్నాయతని ఆలోచనలు.

అందుకే స్కూల్లో టీచర్ ప్రశ్నలకి సరిగ్గా జవాబు చెప్పక తిట్లుతిన్నాడు.

"ఏరా రాజా!... అన్నం తినకుండా ఏమిటా దిక్కులు చూడటం?" భోజనం ముందు తల్లి విసుక్కుంది.

"ఆకలిగా లేదమ్మా!" చిరాగ్గా అన్నం ముందు నుంచి లేచిపోతున్న కొడుకుని వింతగా చూసింది తల్లి.

* * *

రాత్రి తొమ్మిది దాటింది.

నగరమంతా దేదీప్యమానంగా వెలిగిపోతున్నా గోవర్ధన్‌గారి బంగళా మాత్రం నిద్రావస్థలో ఉన్నట్టుంది. లైటు, గోవర్ధన్‌గారి గదిలోనూ తప్ప అంతా దాదాపు చీకటిగా వుంది.

రాఘవయ్య గదిలో కూడా చిన్న లైట్ తప్ప వెలుగులేదు. పది కాకపోయినా అర్థ రాత్రిలా వుంది

రాధిక నిద్రరాక విశాలమైన ఆ డన్‌లప్ బెడ్‌మీద చిరాగ్గా మసులుతోంది. ఎప్పుడూ లేనిది ఆ పిల్లకి ఒంటరితనం పిచ్చెక్కించేలా వుంది

క్లాస్ పుస్తకాలు తీసినా బుర్రకెక్కడం లేదు "ఛీ! డాడీ ఎవ్వరితోనూ మాట్లాడ దంటారు. ఎలా? తనకన్న గొప్పవారితోనే మాట్లాడాలట!

అయితే నేను వారికన్న తక్కువదాన్నయితే నాతో ఏలా మాట్లాడుతాడు?... ఇంత మాత్రం ఆలోచన డాడీకిలేదు!" విసుక్కుంది.

రాధికకి హఠాత్తుగా రాజు గుర్తొచ్చాడు. "అతనెంత బావుంటాడు?... ఎంత చక్కగా మాట్లాడుతాడు? ఏమిటో అతనితో మాట్లాడితేనే మండిపడతాడు డాడీ! రాఘవయ్య కూడా అంతే!... మేమిద్దరం మాట్లాడితే చాలు రాజుకి ఏదో ఓ పని చెప్పి పంపేస్తాడు ఛీ! ఈ పెద్దవాళ్ళందరూ ఇంతే!... పాపం! రాజుక్కూడా తనతో మాటాడటం ఇష్టమే!" ఆలోచిస్తున్న రాధిక త్రుళ్ళి పడింది.

తండ్రి గదిలోంచి పెద్దగా నవ్వులు వినిపిస్తున్నాయి. తల్లి కూడా పగలబడి నవ్వడం ఆ పిల్లకి వింతగా తోచింది.

కాసేపు ఆ నవ్వుల్లో తనూ పాల్గొనాలని మెల్లగా లేచి తండ్రి గదికేసి నడిచింది.

హటాత్తుగా వెళ్ళి తల్లిని జడిపించాలనే కొంటె ఊహతో అడుగులో అడుగు వేసు కుంటూ వస్తున్న ఆ పిల్లకి, తల్లి నోట తన పేరు వినిపించగానే టక్కున ఆగిపోయింది.

"ఛ! మీకు సిగ్గులేదు! పక్క గదిలో రాధిక పడుకుంది. ఇంకా పదిగంటలైనా కాలేదు. ఏమిటీ పిచ్చి?" అలా విసుక్కున్నా అది కోపంలా అనిపించలేదు ఏదో గుణిసినట్టు ఉంది.

"దానిమొహం! చిన్నపిల్ల! దానికేంతెలుసు! అయినా అది ఈపాటికి నిద్రపోయే ఉంటుంది!" తండ్రి గొంతది!

రాధికకి చాలా కోపం వచ్చింది.

"ఏమిటీ తను చిన్నపిల్లా?... తనకేం తెలియదా? అసలు నాన్న ఉద్దేశం ఏమిటి? తను పెంద్రాళే పడుకునే మాట్లైతే నిజమే గానీ... ఏం తెలియదంటే ఎలా?" చిరాగ్గా కిటికీ కర్టెన్ తొలగించి చూసిన ఆ పిల్ల కొయ్యబారి పోయింది.

టేబిల్‌మీద త్రాగుడు సరంజామా, ఆ పక్క డబుల్‌కాట్ మీద దాదాపు నగ్నంగా వున్న తల్లి, తండ్రి!

* * *

రాజు మెలగా లేచాడు. తండ్రి కేసి చూశాడు అతను గాఢ నిద్రలో వున్నట్టు గుర్రు వినిపిస్తోంది. తల్లి తండ్రి మంచం పక్కన చాపమీద ఇద్దరు పిల్లల్ని పెట్టుకుని పడుకుంది.

ప్రతి రోజూ రాత్రి పది దాటాక తండ్రి ఎవరూ చూడకూడదన్నట్టు చదివి అటకమీద దాచేపుస్తకంఏమిటోతెలుసుకోవాలనే ఆరాటం రాజులో ఎక్కువైపోయింది. ఈ రోజు అందరూ త్వరగా పడుకోవడంతో అది చూడ టానికి అవకాశం వచ్చింది.

మెల్లగా ఆ పుస్తకాన్ని తీసుకుని చప్పుడు కాకుండా బైటకొచ్చి పంప్‌సెట్టున్న గదిలోకి వెళ్ళి లైట్ వెలుగులో ఎవరూ చూడ రనుకున్న ప్రదేశంలో కూర్చుని కుతూహ లంగా, ఆతృతగా పుస్తకం పేజీలు తిప్పాడు.

అతనిలోని రక్తం వడివడిగా ప్రవహించి నట్లయింది.

అది ఒక చవకబారు "సెక్స్ బుక్!"

అసభ్యకరమైన ఫోటోలు! కథలు!

* * *

ఆ రోజు మొదలు రాజు తండ్రి తెచ్చే పుస్తకాలు చదవడం, రాధిక నిద్ర నటించి తండ్రి గదిలో బ్లూఫిలిం చూడడం నిత్య కృత్యం అయిపోయింది.

ఇదరిలోనూ చదువు వెనకబడింది.

"రాజూ!" ఓ రోజు మెల్లగా పిల్చింది రాధిక

"ఏం?" కళ్ళతోనే ప్రశ్నించాడు రాజు, తమ కంఠం తల్లిదండ్రులకి ఎక్కడ వినిపిస్తుందో అని.

"ఈ రోజు సాయంత్రం స్కూల్ ఎగ్గొట్టి పార్కుకి రా!" రహస్యంగా అంది.

"ఎందుకు?" వింతగా చూశాడు రాజు.

"చెప్తాగా!" అనేసి చకచకా వెళ్ళి పోయింది రాధిక.

రాజు మనసంతా అదోలా తియ్యగా అయి పోయింది. "రాధిక నన్నెందుకు రమ్మంది? తనని ప్రేమించిందా?" ఏదో సినిమా గుర్తొచ్చి ఉత్సాహంగా లేచాడు.


రాజు, రాధికలు అనుకున్నట్టు యిద్దరి స్కూళ్ళకీ మధ్యగా ఉన్న ఓ పార్కులో ఓ చెట్టుకింద చతికిల పడ్డారు.

"ఏమిటమ్మాయిగారూ?" మౌనాన్ని ఛేదించాడు రాజు. అతనికి ఆతృతగా వుంది వినాలని.

"సినిమా కెడదామా?"

"అమ్మో!" గుండెలమీదే చెయ్యి వుంచు కున్నాడు రాజు, తండ్రి నరసింహావతారం గుర్తొచ్చి.

"ఛీ! నువ్వేం మగాడివి..." విసుక్కుంది రాధిక.



"కాదమ్మాయిగారూ..."

"ఇదుగో రాజూ! నేను చెప్పేది జాగ్రత్తగా విను!... నన్ను అమ్మాయిగారూ, అమ్మాయి గారూ అంటే నేను నీతో మాట్లాడనే మాట్లాడను! చక్కగా 'రాధీ!' అని పిలు!" ఇరవై ఏళ్ళ యువతిలా తన్మయత్వంగా అంది రాధిక

రాజు పొంగిపోయాడు.

"అలాగే!" అన్నాడు ఆనందంగా అతనికి గొప్పింటి పిల్ల పాలేరుని ప్రేమించడం, ధనవంతుల బిడ్డ పనిపిల్లని ప్రేమించడం లాంటి సినిమాలు చాలానే తెలుసు!

"ను... వ్వు... నన్ను ప్రేమించావా?" మెల్లగా అన్నాడు.

"అవును," అన్నట్టు తల ఊపింది రాధిక.

రాజు ఉత్సాహంగా ఆ పిల్ల చెంపమీద ముద్దు పెట్టాడు. ఆమె సిగ్గుతో ముడుచుకు పోయింది

ఆ పిల్లకి ఓ సినిమాలో పదిహేనేళ్ళ పిల్ల పదిహేడేళ్ళ పిల్లాడు ప్రేమించేసుకోవడం గుర్తొచ్చి ఆ హీరోయిన్ తనే అన్నట్టు మురిసిపోయింది

* * *

"ఛంపేస్తాను వెధవా! చదువు మానేసి ఈ వెధవ పుస్తకాలు చదువుతావా?" అటక మీద తాను రహస్యంగా దాచి చదువుకునే పుస్తకాలు కొడుకు తీసి చదవడం చూసిన రాఘవయ్య కొడుకుని చావబాదేస్తున్నాడు.

మేడమీదినుంచి అంతా గమనిస్తున్న రాధికకు కూడా దుఃఖం వచ్చింది రాజుని చూస్తుంటే. అది కేవలం రాజుమీద జాలి మాత్రమే కాదు, నిన్న రాత్రి తండ్రి గదిలో జరిగే తంతు రహస్యంగా గమనించడం చూసిన అతను తనని ఇలాగే బాదేశాడు. కానీ ఎవరికీ వినిపించకుండా... తాము పెద్దవారు గదా! అందుకే అన్నీ రహస్యంగా జరిగిపోవాలి! అయినా వెధవ పుస్తకాలు అని తెలిసినపుడు అతగాడు మాత్రం ఎందుకు చదవాల్సి?... పళ్ళు నూరుకుంది రాధిక.

మర్నాడు మామూలుగా కలుసుకున్నారు రాజూ, రాధికలు.

"రాధి! ... మనం ఎక్కడికైనా వెళ్లిపోదాం!" హఠాత్తుగా అన్నాడు రాజు.

ఉలిక్కిపడింది రాధిక "ఎక్కడికి!"

"ఎక్కడికో అక్కడికి! ఈ విశాల ప్రపంచంలో మనిద్దరికీ చోటు వుండకపోదు!" ఏదో సినిమా డైలాగు విసిరాడు రాజు

"ఇది సినిమాలో డైలాగా?" అని ఆలోచనలోపడ్డ రాధిక కాసేపాగి "అయితే ఎప్పుడెడదాం?" అంది

"నీ దగ్గర డబ్బెంతుంది?" అడిగాడు రాజు.

"ఎక్కువ లేదు! ఐస్‌క్రీమ్స్, అవీ కొనేశాను! ఆఁ... అన్నట్టు మా అమ్మమ్మ ఇచ్చిన వందరూపాయలో ఇంకా నలభై రూపాయలుంది."

"సరే! నా దగ్గర నాలుగుంబావలాఉంది! ప్రస్తుతం చాలు!"

"రాజూ!" అంది రాధిక.

"ఏమిటి?"

"అమ్మని వదిలి నే నెప్పుడూ వుండ లేదు!"

> **కొత్త నిరోధకౌషధం**
>
> జపానులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్, హయషిబిరా బయో కెమికల్ లేబొరేటరీస్‌వారుసంయుక్తంగా ఒక నిరోధకౌషధాన్ని రూపొందించారు. ఈ కొత్త నిరోధకౌషధం వలన ఇతర దుష్ఫలితాలు ఏర్పడకపోవడం ఒక విశేషం జంతు సంబంధమైన విష పదార్థాలను శాకరైడ్స్‌తో కలిపి దీనిని తయారు చేస్తారు. కొన్ని రకాల పాములు, తేళ్ల విషానికి ఇది మంచి విరుగుడు కాగలదు

"ఓస్! అదా! పెళ్లయితే అత్తవారింటికి వెళ్లద్దూ? కాస్త ముందుగా వెడుతున్నాననుకో అంతే!" తేలిగ్గా అనేశాడు రాజు

"కాని...మనం చిన్నపిల్లలం!..."

"భలేదానివే!" పెదగా నవ్వేడు రాజు.

"ఎందుకానవ్వు?" చిరుకోపంతో అంది రాదిక.

"మనం ఈ మధ్య స్కూల్‌కి దుమ్మా కొట్టి చూసిన సినిమాల్లో హీరో, హీరోయిన్లు చిన్నపిల్లలు కాదూ? మనం లక్ష్మిలో చూసిన సినిమాలో పదిహేనేళ్ల అమ్మాయికి కొడుకు పుట్టలేదూ?" ధైర్యం చెప్పాడు రాజు.

రాధికకి ఆ సీన్ గుర్తొచ్చింది. "నిజమే లాస్ట్‌కి పెళ్లి సీన్లో ఆ పిల్లాడికి పాలుకూడ ఇస్తుందా హీరోయిన్!" మెల్లగా గొణిగింది.

"ఆఁ ... ఇంక భయంలేదుగా? ... ఆ సినిమాలోలాగే కొన్నాళ్ళకి పెద్దాళ్ళు మనల్ని వెతికి తీసికెళ్లి పెళ్లి చేసేస్తారు! ఇంక ఆపై మీ అమ్మా నాన్నలా ఒకే గదిలో ఒకే మంచం మీద..." అతని మాటలు పూర్తికాలేదు. సిగ్గుపడి పోయింది రాధిక. చెంపలు అరుణిమ దాల్చాయి.

"మా నాన్నలా బోలెడు సెక్స్‌బుక్స్ పబ్లిగ్గా చదువుకోవచ్చు!" రాధిక చెంపమీద పెదవులాన్చాడు రాజు

పదమూడేళ్ల రాధికా, పదహారేళ్ల రాజా పిన్నిప్రేమికుల్లా ఎవరికీ చెప్పకుండా ఎగిరి పోయారు.

* * *

రోజులు, నెలలు గడిచిపోతున్నాయి. రాజు కోసం రాఘవయ్య దంపతులు, రాధిక కోసం గోవర్థన్ దంపతులు అనేక విధాల గాలించి విసిగి వేసారి పోయారు.

చివరికి ఆశ వదులుకున్నారు.

రెండేళ్ళ తరువాత రాజు మతిస్థిరం లేకుండా ఇల్లు చేర్చబడ్డాడు.

అణగారిపోయిన ఆశ చిగురించిన గోవర్థన్ దంపతులు పరుగున, తూలనాడి వెళ్లగొట్టిన మాజీ డ్రైవర్ ఇల్లు చేరి రాజుని అనేక విధాలుగా ప్రశ్నించి ఓడిపోయారు.


అన్నింటికీ వెకిలిగా నవ్వడం, భోరుమని ఏడవడంతప్ప అతనేలాంటి ఇన్‌ఫర్మేషన్ ఇవ్వలేకపోయాడు.

అతనికి పిచ్చి ఎందుకు ఎక్కిందో మాత్రం వారికి అర్థం కాలేదు.

కానీ ఇద్దరూ కలిసి వెళ్లినప్పుడు ఓ పెద్దమనిషి నమ్మించి ఆ ఇద్దర్నీ ఇల్లు చేర్చి వికసించని ఆ కన్నె కుసుమాన్ని మామ షంగా చిదిమి నేలరాసిన ఆ దృశ్యాన్ని కళ్లారా చూసే, ఆమె ఆక్రందనలు చెవులారా విన్న రాజుకి మతిస్థిరం తప్పిందనీ, ఇంక పరిస్థితి ఇదీ అని అతడు చెపుతాడనీ, ఎవరుచెప్తారు?

పది సంవత్సరాలు గడిచినా రాజులో మార్పులేదు. అలా పిచ్చిగా రోడ్లంట తిరుగుతూనే ఉన్నాడు.

ఏ చిన్నపిల్ల కనిపించినా "రాధీ!




# మనోనైర్మల్యం

మనం ఏ పని చెయ్యాలన్నా మనస్సు — ఎట్టి చికాకులకూ గురికాకుండా నిర్మలంగా ఉండాలి. అలా ఉన్నప్పుడే ఆ పని క్రమంగా నెరవేరుతుంది. లేకపోతే ఆ పని పాడవుతుంది మనస్సు పరిశుద్ధంగా ఉన్నప్పుడే చదువు ఒంటబట్టి విద్యార్థులు పరీక్షలలో కృతార్థులు కాగలరు. ఇట్టి స్థితిలో భగవంతుని ధ్యానానికి మనస్సు నిర్మలంగా ఉండాలని వేరే చెప్పనక్కరలేదు. మనస్సు అపరిశుద్ధంగా ఉన్నప్పుడు చేసే భగవద్ధ్యానం నిష్ప్రయోజనం.

భగవదవతారమూర్తులైన రాముణ్ణి, కృష్ణుణ్ణి విభిన్న చిత్రకారులు చిత్రించే చిత్రాలు వేర్వేరు రీతుల – ఉంటాయి. శిల్పులు చెక్కిన విగ్రహాలు విభిన్న రీతులలో ఉంటాయి. అయినా, దేనిని చూచినా భగవద్భావన కలుగుతుంది. ఒక చిత్రం సరియైనదనీ, మరొకటి సరియైనది కాదని చెప్పలేము. అలాగే ఒక విగ్రహం సరియైనదనీ, మరొకటి కాదనీ చెప్పలేము. మన హృదయం నిర్మలంగా ఉంటె – సరియైన ధ్యానం వుంటే భగవంతుడు మనం తలచు కొన్న రూపంలోనే హృదయంలో కానవస్తాడు.

మనస్సు అద్దం వంటిది. అద్దం మాలిన్యంతో కూడి ఉన్నప్పుడు ఏ వస్తువూ దానిలో ప్రతిబింబించ జాలదు. అది నిర్మలమై, పరిశుభ్రంగా ఉన్నప్పుడే అన్ని వస్తువులూ స్పష్టంగా ప్రతిబింబిస్తాయి. ఆ విధంగానే మనస్సు కాలుష్యం లేకుండా ఉంటే ధ్యానం చేసేవారికి భగవంతునిరూపం గోచరమగుతుంది. చిత్రకారునికి గాని, శిల్పికి గాని ఏదో ఒక రూపమే గోచరమవుతుంది కాని, ధ్యానం చేసేవానికి భగవంతుని రూపాలన్నీ మనోగోచరాలు అవుతున్నాయి. అందువల్ల మనస్సు నిర్మలంగా ఉండడం ఎంతో అవసరం నిర్మల మనస్కుడు, తాను సంకల్పించిన కార్యాల నన్నింటినీ సాధించ గలడు.

ముఖ్యంగా భగవద్ధ్యానానికీ, భక్తికీ మనోనైర్మల్యం మిక్కిలి ఆవశ్యకం ... అది లేకుండా ఎట్టి భగవత్కైంకర్యాలు జరిపించినా, అవి వట్టి భేషజాలు మాత్రమే!

రాధీ!'' అంటూ వెంటపడుతూంటే మొదట్లో భయపడినా అతనివల్ల ఎలాంటి అపకారం జరగదని తెలుసుకున్న జనం అంతగా పట్టించుకోలేదు.

అతను తిన్ననాడు ఇంట్లో తింటాడు. లేనినాడులేదు. ఒకరోజు ఇంటికే రాడు. అయినా ఎవరూ పట్టించుకోరు. తల్లి పట్టించుకున్నా లాభంలేదు.

రాఘవయ్య సెక్స్ బుక్స్ చదువుతూనే ఉన్నాడు.

గోవర్ధన్ విచ్చలవిడి ప్రణయం సాగించడమేగాక తరచు బ్లూ ఫిలిం ఇంటికి తెచ్చి భార్యా సమేతుడై మరీ చూస్తున్నాడు.

నిర్మాతలు పాలవంటి పసి మనసుల్లో రకరకాల విషబిందువులు చిలికించి ఆ పసివారు పతనమైపోతున్నా, తాము కోట్లకి పడగలు ఎత్తుతూనే ఉన్నారు.

* * *

దుర్గాష్టమి! విజయవాడ కనకదుర్గ గుడి ప్రాంతంలో ఇసుక వేస్తే రాలనంతటి జనం!

మెట్ల పొడవునా బారులు తీరివున్న ముష్టివాళ్ళని చూస్తూంటే "అమ్మా!

## పాలకుండలో...

భారతమాతా! వీరు కూడా నీ బిడ్డలేనమ్మా! ఎందుకు వీరి రాతలిలా ఉన్నాయి?'' అని ఎలుగెత్తి అడగాలనిపిస్తుంది.

ముష్టివారి కళ్ళలో ఆకలి ఆక్రందనలు! అవి అర్థం చేసుకునో, లేక గంపెడు పుణ్యం మూట కట్టుకోవాలనే స్వార్థంతోనో కొందరు పైసలు వారి మీదికి విసిరేస్తున్నారు.

చిరిగిపోయిన నిక్కరు, బనీను వేసుకుని బారెడు గడ్డంతో ఎముకల గూడులా ఉన్న ఒక ముష్టివాడు పట్టులంగా ఓ చేతో ఎత్తిపట్టుకుని మరోచేత పూలసజ్జ పట్టుకుని తల్లిదండ్రులవెనక దర్పంగా నడుస్తున్న ఓ పిల్ల చెయ్యి పట్టుకుని "రాధీ!'' అన్నాడు ఆనందంగా. అతని కళ్ళలో కోటి దివ్వెలకాంతి!

త్రుళ్ళిపడింది వీదురు మెట్టు మీద కూర్చున్న మరో ఎముకలగూడు.

నిప్పులు కురిపించాడు ఆ పిల్ల తండ్రి. ఆ పిల్ల అసహ్యంగా చూసి చెయ్యి విదిల్చుకుని తల్లి చాటుకుపోయి నిల్చుంది.

"ఏరా! రాస్కెల్! ఆ పిల్ల గాజులు కాజేద్దామనుకున్నావా?'' మెట్ల మొదట్లో నిల్చున కానిస్టేబుల్ దూకుడుగా వచ్చి ఆ ముష్టివాడి దవడ పగలగొట్టాడు.

కాస్సేపు అంతా నిర్ఘాంతపోయారు.

"రాధీ!...నేను!... నీ రాజుని రాధీ!'', తిరిగి ఆ పిల్ల చెయ్యి అందుకోబోయిన అతన్ని కానిస్టేబుల్ కోపంతో తన్నిన తన్నుకు లుంగలు చుట్టుకుని మెట్ల మొదట్లోకొచ్చి పడ్డాడు.

"రాజా!'' తూలుకుంటూ వచ్చింది ఆ మరో ఎముకల గూడు. ప్రాణాలు పోతున్నట్టు బాధపడుతున్న ఆ ముష్టివాడు మెల్లగా కళ్ళువిప్పి తనని పిల్చిన వ్యక్తిని చూసి కళ్ళు చిట్లించాడు.

"రాజా!... నేను రాజా! నీ రాధిని!'' దుఃఖంతో ఆమె మాట తడబడింది. ఇంకా తన కంట కన్నీరున్నందుకు ఆమెకే ఆశ్చర్యం వేసింది.

చిత్రం! రాజా ఆమెని గుర్తించాడు!

"రాధీ!'' క్షణం అతని కళ్ళలో జీవం వచ్చింది

"రాజా !" అతని ఒడిలోకి ఒరిగిపోయింది నూటనాలుగు జ్వరంతో, కాసిని టీ నీళ్ళయినా లేక అలాగే ఆ లైన్‌లో కూర్చుని అడుక్కుంటున్న లక్షాధికారి ఏకైక పుత్రిక అయిన రాధిక !

"ఏమిటీ న్యూసెన్స్ ?" విసుక్కున్నారు భక్తులు.

"లేరా ! వెధవా ! మీకూ్కడా ప్రేమలేనట్టా ?...అందుకే ఇలా తగలడింది దేశం!" తన విట్టుకు తనే పగలబడి నవ్వాడు కానిస్టేబుల్.

"పాపం !" అనుకున్నారు కొందరాడవాళ్ళు.

"లేవండి !" మరోసారి గర్జించి లాఠీతో ఒకరి కౌగిల్లో ఒకరు ఒదిగినట్లున్న రాజా రాధికల్ని చెరోటీ తగిలించాడు కానిస్టేబుల్.

వారు కదల్లేదు !

తను తన్నిన తన్నుకు అతనూ, తిండిలేక


# మీ చిగుళ్లను దృఢంగా వుంచుకోండి
# మీ పళ్లకు దీర్ఘ ఆయుస్సునివ్వండి.



# కేవలం ఫోర్‌హాన్స్‌లో మాత్రమే చిగుళ్లను దృఢపర్చగల ఒక ప్రత్యేకమైన అస్ట్రింజంట్ కలదు.

దీని అద్వితీయమైన రుచియే దీని ప్రభావానికి ఋజువు

ఫోర్‌హాన్స్‌లోని అస్ట్రింజంట్ చిగుళ్లకు విశిష్టమైన రక్షణనిస్తుంది. ఈ అస్ట్రింజంట్ వాపును అరికట్టి బలహీనమైన మరియు మెత్తబడిన చిగుళ్లను సంకోచింపజేసి వాటిని ఆరోగ్యంగా వుంచుతుంది. మీ పళ్లకు దీర్ఘ ఆయుస్సు మరియు దృఢమైన ఆధారాన్ని ఆరోగ్యమైన చిగుళ్లే ఇవ్వగలవు. ఆరోగ్యమైన పళ్లకు కూడా కావాలి దృఢమైన చిగుళ్ల ఆధారం. అందుకే మీకు కావాలి ఫోర్‌హాన్స్...అస్ట్రింజంట్ కల్గిన అద్వితీయమైన టూత్‌పేస్టు.




## ఫోర్‌హాన్స్‌ను విశ్వసించండి.

ఇది పళ్ల డాక్టరు సృష్టించిన టూత్‌పేస్టు

288 F 203 TEL

శాస్త్రప్రయోగము - నవ్యుంసకత్వము

# సెక్సు హాస్పిటల్



దుర్వ్యసనాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించలేనివారు వెంటనే సంప్రతించండి!

డా॥ A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D. F.N.F.U.(CEYLON) R.A.M.P.
గవర్నరుపేట, మ్యూజియంరోడ్, విజయవాడ-2 (A.P.)

ముఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స

Phone No. 63753

కోటగుమ్మమ్, గోదావరి స్టేషన్ దగ్గర
అజంతాహోటల్ ఎదుట, రాజమండ్రి.

లతకు పందిరే అందం..... మహిళకు




తయారుచేయువారు:
శ్రీ గోల్డు కవరింగ్ వర్క్సు Regd.
P.B.No. 35, శ్రీమహల్, మచిలీపట్నం. A.P.

ఆంధ్రపత్రిక దినపత్రికలో
ఆడవాళ్లకి అన్నీ ఆకర్షణలే వెలువడుతున్నాయి!

అశేష ప్రజల విశేష ఆదరాభిమానాలు పొంది 24 సం॥లు పూర్తిచేసుకొని సిల్వర్ జూబ్లీకై పరుగులు తీస్తున్న

జెమిని పండ్లపొడి

వివిధ సైజులలో లభించును




గట్టి చిగుళ్ళకు, తెల్లని మెరిసే పండ్లకు, నోటి దుర్వాసన పోగొట్టుటకు సాటిలేని మేటి పండ్లపొడి జెమిని

భారతదేశంలో ప్రప్రథమంగా ప్రవేశపెట్టబడిన సుగంధమిశ్రమ పండ్లపొడి జెమిని పేస్టుకంటే అనంగ మూనెల అపూర్వ సమ్మేళనం.

తయారుచేయువారు
జెమిని కెమికల్ ప్రొడక్ట్స్

## పాలకుండలో...

జ్వర తీవ్రత చేత ... హఠాత్తుగా అయిన వాళ్లని చూసి తట్టుకోలేక ఆమె ప్రాణాలు కోల్పోయారని తెలియని కానిస్టేబుల్ మరో సారి బూటు కాలితో బలంగా తన్నాడు.

ఆ తన్నుకు ఇద్దరూ వెల్లకిల పడ్డారు. పరిస్థితి గమనించిన అతనో క్షణం తెల్ల బోయాడు. వెంటనే తేరుకుని జనాన్ని అదుపులోకి తీసుకురావాలన్నట్టు మరికొంత మంది బలగాన్ని రప్పించి ఆ రెండు శవాల్ని మున్సిపాలిటీ బండిలో చేర్పించి, తమ డిపార్ట్ మెంట్ ఎంత చురుగ్గా పని చెయ్యగలదో నిరూపించాడు.

ప్రకృతి మౌనంగా రోదించింది!

కనకదుర్గమ్మ తృళ్లిపడింది!

ఒక్కబొట్టు కన్నీరు విడవడానికైనా అప్తులు లేని ఆ ప్రేమికుల్ని చూసి కృష్ణ వేణమ్మ అల్లాడిపోయింది!

"మా ఈ చావుకు కారకులెవరు?

పసివారి ఎదుట విచ్చలవిడి ప్రణయం సాగించి వారిలో వింతకోరికలు జనించడానికి కారకులైన ఆ పెద్దలదా? వెధవ పుస్తకాలు అంటూనే వాటిని అద్దెకి తెచ్చి చదివి తాత్కాలికపు ఉద్రేకం పొంది ఆనందించే రాఘవయ్యలాంటి వారిదా? కాక అలాంటి పుస్తకాలని సంఘంలో నిషేధించలేని ప్రభుత్వానిదా? లోకం ఏమైతేనేం తమకు నాలుగు డబ్బులు రాల్తే చాలు! అనుకుని అడ్డమైన అశ్లీలతలను సినిమాల్లో ఇరికించి, అమాయకులైన పసివార్ని పతనం చేసే ఆ నిర్మాతలదా? అదీగాక తమ మనుమరాలు వయసున్న ఓ పసిపాపని, ఓ విడీవిడని మొగ్గని అమానుషంగా నలిపి రాక్షస ప్రవృత్తిగా ఆనందించడమేగాక, ఆ పిల్లల్నే అయిన కాడికి అమ్మి డబ్బు చేసుకుని చేతులు కడుక్కున్న ఆ పెద్దమనిషిదా? కాక అధికార బలంతో ముందు, వెనకా చూడకుండా దిక్కులేని అమాయక ప్రాణుల్ని బూటుకాలితో తన్నిన పోలీసుదా?

ఎవరిది తప్పు?... ఎవరు కారకులు?

ఎవరు? ఎవరు? ఎవరు?"

అని నిలదీస్తున్నట్టు, ఆవేశంగా ప్రశ్నిస్తున్నట్టు ఉన్న ఆ అభాగ్యుల శవాలని చూసి జవాబు తోచని కనకదుర్గమ్మవారు మామూలుగా, ఓ సామాన్య ప్రేక్షకురాలిలా చూస్తూండిపోయింది.